# ప్రాత: స్మరణ

ఓం నమో వాసుదేవాయ హరయే పరమాత్మనే
ప్రణత: క్లేశ నాశాయ గోవిందాయ నమోనమ:
　　కరాగ్రే వసతే లక్ష్మీ కరమధ్యే సరస్వతీ
　　కరమూలేతు గోవింద: ప్రభాతే కరదర్శనమ్
సముద్రవసనే దేవి పర్వతస్థన మండలే
విష్ణుపత్ని నమస్తుభ్యం పాదస్పర్శం క్షమస్వమే
　　అహల్యా ద్రౌపదీ సీతా తారా మండోదరీ తథా
　　పంచకంనామ స్థదే నిత్యం మహా పాతక నాశనమ్
అదితిర్విదులా కలీ వినతాచ ఉమాసతీ
శర్మిష్ఠా దమయంతీచ సావిత్రీ చాంజనీ తథా
　　మైత్రేయీ విష్పలా గార్గి శచీవధ్రి మతీ తథా
　　గౌతమీ సంఘమిత్రాసా సుమిత్రాచ సరస్వతీ
అనసూయారుంధతీ మీరాబాయి దాహరస్త్రీ తథా
చెన్నమ్మా చమహాదేవి అక్కరుద్రాంబ రుక్మిణీ
　　జయమతీచ భవానీచ వీణా ప్రీతిశ్చ కల్పనా
　　మయనల్లా శారదామాతా భగినీచ నివేదితా
జిజాలక్ష్మీరహల్యాచ దుర్గాయేసూ స్తథా రమా
పన్నాకృష్ణాకుమారీచ పద్మినీ రామరక్షితా
　　భారతే హిందు నారీణాం భవేత్ సంఘటనం ధృఢమ్
　　ఇతి సంస్థాపితారాష్ట్ర సేవికా సమితీర్యయా
సంస్కృతేశ్చ స్వధర్మస్య రక్షణార్థం సమర్పితం
క్షణశ: కణశశ్చైవ జీవితం చందనం యథా
　　యయారామ యశోగానై: కృతా భారత జాగృతి:
　　లక్ష్మీకేళకరోపాఖ్యాం స్మరామో మావశీవయమ్
మాతృవత్ స్నేవాత్సల్యం రాష్ట్ర కార్యర్థ ఈవనం
సరస్వతి నమస్తుభ్యం సేవికా ప్రేరణా స్రవమ్
　　ఏతా ఉజ్వల చారిత్ర్య: స్త్రియ: ప్రాత: సదాస్మృతా:
　　భవంతి శీ శౌర్యాదీన్ వితరన్త్యై గుణాన్సదా
గంగా గోదా బ్రహ్మపుత్రా గోమతీచ సరస్వతీ
కావేరీ యమునా కుంభా సింధురేవా ఇరావతీ
　　ప్రాత: స్మరణ మేతద్యో నిత్యం నియమత: పఠేత్
　　అఖండం భారతం నిత్యం తస్యస్ఫురతి చేతసి

భారత్ మాతాకీ జయ్!

## సాయంస్మరణ

**ఓం అసతోమా సద్గమయ, తమసోమా జ్యోతిర్గమయ**

**మృత్యోర్మా అమృతంగమయ, ఓం శాంతి శ్శాంతి శ్శాంతి:**

**భజేతసామరస్యం జనో భారతేస్మిన్**

**భవేదేక రాష్ట్రాత్మికా సన్మతీర్న:**

**భవేదార్య ధర్మో గురుర్విశ్వకార్యే**

**ప్రభో హిందు ధర్మోధునా వర్ధతామ్॥**

### దశ నమస్కారాలు

ప్రథమోమే నమస్కార: ప్రచోదనాయ మిత్రాయ

నమస్తే జో గోళకాయ

ద్వితీయోంమే నమస్కార: జాతవేదసే దేవాయ

ప్రాణీనాం పావకాయ

తృతీయోంమే నమస్కార: నమో వరుణ దేవాయ

జగతి పోషకాయ

చతుర్థోంమే నమస్కార: నమోవాయు దేవతాయై

స్పర్శరూప తన్మాత్రాయై

పంచమోమే నమస్కార: రత్నగర్భ వసుధాయై

నిత్యమాధార భూతాయై

షష్టోంమే నమస్కార: నమో భారత జనన్యై

స్వాభిమున ప్రతిమాయై

సప్తమోమే నమస్కార: జనన్యై జనకాయ

స్నేహభావ ప్రేరకాయ

అష్టమోమే నమస్కార: నమో విద్య సేవకాయ

ఆత్మజ్ఞానబోధకాయ

నవమోమే నమస్కార: బ్రహ్మరూప స్వదేహాయ

జాగరీత చైతన్యాయ

దశమోమే నమస్కార: నమోదిగ్భ్య ఆకాశాయ

పురోమార్గ దర్శకాయ

# ప్రార్థన

నమామో వయం మాతృభూ: పుణ్య భూస్త్వాం
త్వయా వర్ధితా: సంస్కృతా: స్త్వత్సుతా:
అయే వత్సలే మంగలే హిందుభూమే
స్వయంజీవితాన్యర్పయామస్త్వయి

నమో విశ్వశక్త్యై నమస్తే నమస్తే
త్వయా నిర్మితం హిందు రాష్ట్రం మహత్
ప్రసాదాత్తవైవాత్ర సజ్జా: సమేత్య
సమాలంబితుం దివ్య మార్గం వయమ్

సమున్నామితం యేన రాష్ట్రం న ఏతత్
పురోయస్య నమ్రం సమగ్రన్ జగత్
తదాదర్శ యుక్తం పవిత్రం సతీత్వం
ప్రియాభ్య: సుతాభ్య: ప్రయాచ్ఛాంబతే

సముత్పా దయాస్మాసు శక్తిం సుదివ్యాం
దురాచార దుర్వృత్తి విధ్వంసినీం
పితాపుత్ర భ్రాతౄంశ్చ భర్తారమేవం
సుమార్గం ప్రతి ప్రేరయన్తీమిహ

సుశీలా: సుధీరా: సమర్థా: సమేతా:
స్వధర్మే స్వమార్గే పరం శ్రద్ధయా
వయం భావితేజస్వి రాష్ట్రస్య ధన్యా:
జనన్యో భవేమేతి దేహ్యాశిషమ్

**భారత్ మాతాకీ జయ్!**

1. ఓ మాతృభూమీ! ఓ పుణ్యభూమీ! నీవు పెంచి పోషించి సంస్కరించిననీ కుమార్తెలమైన మేము నీకు నమస్కరిస్తున్నాము.
వాత్సల్యమయీ! శుభములోసగు హిందుభూమీ, నీకోసం మా జీవిత కుసుమాలర్పిస్తున్నాము
2. ఓ విశ్వశక్తీ!నీకు నమస్కారము ఈ మహత్తర హిందూ రాష్ట్రాన్ని నీవే నిర్మించితివి. నీ కృపవల్లనే మేము దివ్య మార్గాన్ననుసరించుటకు సంసిద్ధమై సంఘటితమైనాము.
3. సతీత్వము వల్లనే ఈ రాష్ట్రము ఉన్నతి గాంచింది. దాని ఎదుటనే సమస్త ప్రపంచము నమ్రతతో తలవంచింది. అమ్మా! ఆ ఆదర్శ పవిత్ర సతీత్వాన్ని నీ ప్రియ పుత్రికలమైన మాకు ప్రసాదిచుము.

4. దురాచారాలను, దుష్టభావనలను నిర్మూలించగల దివ్యశక్తి మాలో ఆవిర్భవించగలదు. దానివల్ల మా తండ్రులను, పుత్రులను, సోదరులను, భర్తను (సమస్త భారతీయ బంధువులను) సన్మార్గాన్ననుసరింపజేసే ప్రేరణ కలిగించగలము.(అదే మార్గములో నిడిపిస్తాము)

5. మన ధర్మములోని మన మార్గముల యెడల అత్యంత శ్రద్ధతో మేము సుశీలులం, సుధీరలం, సమర్థులం, సుసంఘటితమై భవిష్యత్తులో తేజో సంపన్నము కాబోవు రాష్ట్రము నిర్మించు పుత్రులకు ధన్యమాతలం అగునట్లు ఆశీర్వదింపుము.

భారతమాతకు జయమగుగాక.

## భోజన మంత్రము

**అన్న గ్రహణ్ కరనేసే పహలే విచార్ మనమే కరనాహై**
**కిస్ హేతూసే ఇస్ శరీర్‌కా రక్షణ్ పోషణ్ కర్‌నాహై**
**హే పరమేశ్వర్ ఏక ప్రార్థనా నిత్య తుమ్హారే చరణోంమే**
**లగ్‌జాయే తన మన ధన్ మేరా మాతృభూమికీ సేవామే**

భారత్‌మాతాకీ జయ్

భావము : అన్నమును గ్రహించేముందు ‘ ఎందుకొరకు ఈ శరీరము యొక్క రక్షణ, పోషణ చేయాలి? అని మనస్సులో ఒక్కసారి ఆలోచించుకోవాలి. హే పరమేశ్వరా! నిత్యమూ నీ చరణముల వద్ద ఒక ప్రార్థన. ఈ తనువు, మనస్సు, ధనము అంతా మాతృభూమి యొక్క సేవలో వినియోగింపబడనీ!

**ఓం సహనావవతు**
**సహనౌభునక్తు**
**సహ వీర్యం కరవావహై**
**తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై**
**ఓం శాంతి: శాంతిం** (కృష్ణయజుర్వేద ఉపనిషత్)

భావము : మనమిరువురము(గురువు – శిష్యుడు) పరస్పరము కలిసి శౌర్యము ప్రకటించెదము. మన అధ్యయనము ఉజ్జ్వలమై వెలుగొందునుగాక. పరస్పరము ద్వేషించుకొనక ఉండెదముగాక, మూడు విధములైన శాంతి (ఆది భౌతిక, ఆధ్యాత్మిక ఆది దైవిక) నెలకొనుగాక.

## వందేమాతరం

వందేమాతరం
సుజలాం, సుఫలాం, మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం వందే మాతరం
శుభ్రజ్యోత్స్నాపులకితయామినీమ్
పుల్లకుసుమితా ద్రుమదళశోభినీమ్
సుహాసినీం , సుమధురభాషిణీం
సుఖదాం వరదాం మాతరం! వందేమాతరం
కోటికోటికంఠ కలకలనినాదకరాలే
కోటికోటి భుజైర్ధృత ఖర కరవాలే
అబలా కేనోమా ఎతొబలే
బహుబల ధారిణీం, నమామి తారిణీం
రిపుదళవారిణీం, మాతరం వందేమాతరం

తుమి విద్యా తుమి ధర్మ
తుమి హృది తుమి మర్మ,
త్వం హి ప్రాణా: శరీరే
బాహుతే తుమి మా శక్తి
హృదయే తుమి మా భక్తి
తొమారయి ప్రతిమాగడి
మందిరే మందిరే మాతరం వందేమాతరం
త్వం హి దుర్గా దశ ప్రహరణ ధారిణీ
కమలా కమలదళవిహారిణీ
వాణివిద్యాదాయినీ
నమామిత్వాం, మాతరం నమామి కమలాం, అమలాం, అతులాం
సుజలాం, సుఫలాం, మాతరం వందేమాతరం
శ్యామలాం, సరలాం
సుస్మితాం, భూషితాం
ధరణీం, భరణీం మాతరం వందేమాతరం

## వందేమాతరం భావం

జననీ నీకు వందనం!

పుణ్యప్రదములైన గంగ, యమునాది జీవనదులను కలిగిన దానవు. మధురఫలభరితవు. మలయ పర్వతములనుండి వీచే గాలులచేత చల్లదనాన్ని పొంది మా సీదతీర్చే వాత్సల్యపూర్ణవు అయిన తల్లీ! నీకు నమస్కరిస్తున్నాను.

స్వచ్ఛమైన తొలివెన్నెల చేత పరవశించిన రాత్రులు కలిగినదానవు వికసించిన పారిజాత సుమాలతో శోభించే నిత్యమంగళ రూపానివి, ధరహాస చంద్రికలతో మాపై ప్రేమామృతాన్ని కురిపించే వాత్సల్యపూర్ణవు, లలిత వదనసంభరిత సంభాషణా చతురవు అయిన తల్లీ! నీకు ప్రణామములు.

విజయయాత్రా సంరంభోత్సవ సమయంలో అసంఖ్యాక ప్రజల గొంతులలో నినదించే జయజయశబ్దానివి నీవు. కోట్లాది భుజాలపై ధరింపబడిన పదునైన ఖడ్గ సముదాయం కల్గినదానవు. క్షితికాధిక బలసంపన్నురాలవైన ప్రచండ శకి స్వరూపిణివి అయిన నిన్ను అబల అని పేర్కొనటంలో ఔచిత్యం లేదు. తల్లీ! శత్రుమూకలను సంహరించగల బలోపూతమైన వీరమాతవు నీవు. ప్రాణికోటి సకల దు:ఖాలను పోగొట్టి తరింపచేయగలదానవు నీవే తల్లీ!

నీవే సమస్త జ్ఞానానివి, ధర్మానివి,సకల జీవకోటిలో చేతనా కేంద్రమైన హృదయస్థానానివి సకల జ్ఞాన సారానివి సమస్త జీవుల ప్రాణానివి నీవు. మమ్ములను దివ్యబలసంపన్నులుగా పెంచి పోషించే వీరమాతవు నీవు.అరి వీర భయంకరమైన మాభరుజాంతర్నిహితమైవున్న శక్తివినీవే తల్లీ! అమ్మా! మా అందరి హృదయాలలో జనించే భక్తిరూపానివి వీవే. ప్రతి మందిరంలోను దివ్యమంగళ విగ్రహాన్ని ప్రతిష్ఠించుకొంటాము దశవిధ ఆయుధ ధారిణి అయిన దుర్గవు నీవు సకల సంపత్ ప్రదాయిని అయిన లక్ష్మీదేవివి నీవు. పరంపర విద్యాప్రదాయిని అయిన సరస్వతీ మూర్తివి నీవు. తల్లీ! నీకు అభివాదములు అనంతైశ్వర్య ప్రదాతవు. అనన్యసామాన్యురాలివి. పుణ్యజలపూర్ణవు. అన్నపూర్ణవు అయిన మాతృమూర్తీ! నీవు వందనములు.

సస్యశ్యామలవు సరళవర్తనివి. మందస్మిత వదనారవిందవు సకలాభరణ భూషితవు అయిన మాతృమూర్తీ,విశ్వ జననీ! నీవు శతాధిక వందనములు, శతసహస్రప్రణామములు.

సంఘటనా మంత్రం

సంగచ్ఛధ్వం సంవదధ్వం సంవో మనాంసి జానతామ్
దేవా భాగం యథా పూర్వే సంజానానా ఉపాసతే (ఋగ్వేదము)

## తెలుగు గీతములు

1

సౌఖ్యాలకు నిలయమౌ స్వర్గసీమ మనకేల వాత్సల్యము పంచియిచ్చు మాతృభూమి ఉండగా॥

1. దేవతలీ దేశాన దేహధారులౌదురట జపతప సాధనలు చేసి జన్మరహితులౌదురట
మరల మరల మాధవుడే ఇటకు వచ్చి పోవునట మంచివారి బ్రోచి దుర్మతులను ద్రుంచునట
2. అచ్చరుల వియచ్చరుల సొబగులు మాకేలా? తుంబురాది గంధర్వుల గానాలవి యేల?
కన్నతల్లికన్నీరీ కరములతో తుడిచెదము హృత్తంత్రులు మీటి ఆమె ఉల్లము రంజిలజేతుము॥
3. చిరయశోల లాముడూ శ్రీరాముడు మనవాడే సురగంగను భువి కొసగిన భగీరథుడు మనవాడే
ఆత్మాహుతి నొనరించిన అమరవీరులెందరో ఆదర్శముగా నిలిచిరి ఆకసమున తారలైరి॥

2.

మాతృదేవత మందిరమ్మున పుష్పమాతృలమైన చాలు మాత భారతి చరణరజమున ధూళికణములమైన చాలు॥

1. దూర స్వర్గపు రారులందున ఉరకలెత్తెడి కోరికలతో క్షుద్రభౌతిక సుఖ విలాసపు క్షుభిత జీవన యాత్రలొద్దు
తోటి హైందవ జీవనమ్ముల కోటి రవికిరణాలు నింపగ మాదు బ్రతుకులు సమిధలయ్యే
మహద్భాగ్యము మాకు చాలు॥మాత॥
2. పూలమాలల సుఖములొద్దు పొగడ్తలకై పరుగులొద్దు పదవియే పరమార్థమయ్యెడి పరమమోహ పథమ్ములొద్దు
భారతీ ముఖ మండలమ్మున భాగ్యరేఖలమైన చాలు భావివైభవ సాధనమ్మున బ్రతుకులే బలియైన చాలు ॥
3. శాంతికోసం క్రాంతినాది సమతకై సమరమ్మునాది సకలసంపదలందుతూగే స్వజన దర్శన కాంక్షనాది
ప్రాంతభాషా భేద భ్రాంతుల జ్వాలలను విశ్రాంతిలేదు అన్నపూర్ణకు ఆకలుంటే అమృతమ్మే చేదు నాకు॥
3. నాదుతల్లి నాదు చెల్లి నాదు సర్వము నాదు జాతియె నాదు ప్రజలే నా కుటుంబము నాదు దేశమె
నాకులోకము, తరుణహైందవ వీర తేజము జగతి దెల్పుటె వ్రతము నాకు
తల్లి భారతి ఒడిని తనువును సమర్పించుటెముక్తి నాకు ॥మాతృ॥

3.

ఇదే మన భారతం ఇలలో పూలరథం – శక్తియుతం – ముక్తిపథం అరవిరసిన మందారం ఇది జగతికి సింగారం॥

1. రంగేదైనా రూపేదైనా తీరేదైనా దారేదైనా ఏవేషం అయినా భాషేదైనా నివసించే ఆ చోటేదైనా
మనిషికి వరసైనా కాకున్నా॥2॥ ఇది మమతల బంగారం ఇది జగతికి సింగారం॥
2. ఋషిముని జనము దేవతగణము వేదజ్ఞానమై వెలసిన వనము రామాయణము మహాభారతము
భాగవతమ్ము చూపిన పథము, సకలజనులసుఖ జీవన యానం॥2॥
ఇది విలువల మణిహారం – విశ్వానికి ఆధారం॥ఇదే॥
3. అస్త్రం శస్త్రం శాస్త్రంచాత్రం అర్చనకై అర్పించెడి పుష్పం ధర్మనిష్ట కలిగించిన దీపం త్యాగనిరతి తిరుగాడెడి
ధూపం,బ్రతుకే భారతికొక నైవేద్యం॥2॥ ఇదివీరుల వ్యవసాయం వినువీధుల కాషాయము॥ఇదే॥